www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 29 సెప్టెంబర్ 2023
5
కాకినాడ



ఎంఎస్ స్వామినాథన్ మృతికి సిపిఎం సంతాపం

ప్రజాశక్తి - కాకినాడ

వ్యవసాయ శాస్త్రవేత్త, హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ మృతికి సిపిఎం సంతాపం వ్యక్తం చేసింది. ఈ మేరకు సిపిఎం జిల్లా కన్వీనర్ మోర్త రాజశేఖర్ గురువారం ప్రకటన విడుదల చేశారు. ఎంఎస్ స్వామినాథన్ తన పరిశోధనలతో మేలైన గోధుమ, వరి వంగడాలను సృష్టించి ప్రపంచ ఆకలి తీర్చారన్నారు. అంతేకాకుండా ఆహార వృద్ధిలో భారత్ స్వయం సంవృద్ధి సాధించేందుకు ఎంతో కషి చేశారన్నారు. ఆయన వ్యవసాయ రంగంలో చేసిన కృషికి పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మ విభూషణ్, రామన్ మెగాసేసే లాంటి ఎన్నో పురస్కారాలు అందుకున్నారని గుర్తు చేశారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి సంతాపం తెలిపారు.

ఉద్యమాలపై ఉక్కుపాదం

- శాంతియుత నిరసనలపైనా పోలీసుల జులుం
- అక్రమ అరెస్టులకు పాల్పడుతున్న వైనం
- పరుష పదజాలంతో అతి చేస్తున్న ఖాకీలు
- మహిళలు అని కూడా చూడకుండా దురుసు ప్రవర్తన



బుధవారం జరిగిన ధర్నాలో సిపిఎం నాయకుడు తిరుమలశెట్టి నాగేశ్వరరావును కాలర్‌పట్టుకుని తీసుకెళ్తున్న పోలీసులు, నాయకులను లాక్కెళ్తున్న పోలీసులు

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

ఉద్యమాలపై సర్కారు ఉక్కుపాదం మోపుతోంది. పోలీసులను ప్రయోగించి భయాందోళనలకు గురిచేస్తోంది. అనుమతులు తీసుకున్నా అక్రమ అరెస్టు చేయిస్తూ అలజడులు సృష్టిస్తోంది. శాంతియుత నిరసనలపైనా పోలీసులు జులుం ప్రదర్శిస్తున్నారు. మహిళల పట్ల మగ పోలీసులు దురుసుగా వ్యవహరిస్తున్నారు. ఈ పోకడలపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా నిరసన చేపట్టాలని వామపక్షాలు నిర్ణయించాయి. ఇందులో భాగంగా ఈ శాంతియుత నిరసన కోసం పోలీసుల నుంచి ముందస్తుగా అనుమతులు తీసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం కాకినాడలో వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టాయి. అయితే పోలీసులు వ్యూహాత్మకంగా వ్యవహరించి ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీసు, ప్రైవేటు వాహనాలను తీసుకొచ్చి, రోప్, బారికేడ్లను అడ్డుపెట్టి మరీ నేతలను అరెస్టు చేశారు. కాలర్లు పట్టుకుని నాయకులను గుంజుకెళ్లారు. మహిళా నేతలు అని కూడా చూడకుండా మగ పోలీసులు రెచ్చిపోయారు. బాధ్యతాయుతంగా, సామరస్యంగా వ్యవహరించాల్సిన కాకినాడ డిఎస్‌పి మరళీకృష్ణారెడ్డి ఒకడుగు ముందుకేసి 'నా కొడకల్లారా...' అంటూ నాయకులపై విరుచుకు పడ్డారు. ఆనక జరిగిన ఘటనపై పోలీసుల తప్పేమీ లేనట్లుగా సమర్థించుకునే ప్రయత్నం చేశారు. వామపక్ష నాయకులు చేసిందేమిటి, ఎందుకు పోలీసులు అతిగా ప్రవర్తించారు. వైసిపి ప్రభుత్వం అన్ని వర్గాలపై భారీగా విద్యుత్ ఛార్జీల భారం వేసినందుకు నిరసన నిర్వహించడం తప్పా.? అని ప్రజా సంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు. పోలీసులు ఈ విషయంలో ఓవరాక్షన్ ఎందుకు చేశారో అర్థం కాని పరిస్థితి.

ప్రజా సమస్యలను పరిష్కరించాలని వామపక్షాలు, కనీస వేతనాల కోసం కార్మికులు, స్కీమ్ వర్కర్లు, పిఆర్‌సి సాధన, సిపిఎస్ రద్దు కోసం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఖాళీ పోస్టుల భర్తీ కోసం నిరుద్యోగులు, విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విద్యార్థి సంఘాలు ఇలా అన్ని వర్గాల ప్రజల కోసం ప్రజాస్వామ్య బద్ధంగా శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్నాయి. ఇది ప్రభుత్వానికి కంఠగింపుగా మారింది. ఈ ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతుంది. ప్రశ్నిస్తున్న వారిని అరెస్ట్ చేయిస్తుంది. న్యాయం కోసం అడుగుతున్న వారి నోళ్లు మూయించాలనే ప్రయత్నాలు పోలీసుల ద్వారా జోరుగా సాగుతున్నాయి.

అనేక నిర్బంధాలు

ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసనలు తెలియజేసే హక్కు ప్రతి పౌరుడికీ ఉంటుంది. కాని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంఘాల నేతలపై బెదిరింపులకు దిగుతుండడం విస్మయాన్ని కలిగిస్తుంది. కార్మికులు, కర్షకులు, స్కీం వర్కర్లు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, విద్యార్థి సంఘాల నేతలపై పోలీసులు అనేక నిర్బంధాలను విధిస్తున్నారు. ముందస్తుగా అరెస్టులు చేసి ఉద్యమాలను అణగదొక్కాలని ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో బాలాజీ చెరువు సెంటర్‌లో నెహ్రూ విగ్రహం వద్ద 60 ఏళ్లుగా నిరసనలు జరిగేవి. వైసీపీ అధికారంలోకొచ్చిన తర్వాత స్థానిక ఎంఎల్‌ఎ చంద్రశేఖర్‌రెడ్డి తన అధికారాన్ని ఉపయోగించి విగ్రహాన్ని తొలగించారు. అక్కడ నిరసనలు చేసుకునే హక్కుని హరించారు. విగ్రహం తొలగింపుని ప్రతిఘటిస్తూ ప్రముఖ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు దీక్ష చేశారు. భగ్నం చేసిన పోలీసులు రాత్రి వేళ స్టేషన్లు తిప్పించి నానా అగచాట్లకు గురి చేశారు. పూలే కాలనీ పేరు మార్పుపైనా ప్రజా సంఘాల ఉద్యమం తారా స్థాయికి చేరగా కిరాయి వ్యక్తులతో హత్యా ప్రయత్నం సాగించారు.

కలక్టరేట్ వద్ద ధర్నాలు నిషేధం దేనికి.?

కాకినాడ జిల్లా కేంద్రంలో ప్రతి చిన్న అంశానికి పోలీసుల హడావుడి ఎక్కువైపోతున్న తరుణంలో ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ అవస్థలు, సమస్యలను చెప్పుకోవడానికి వీలులేకుండా పోయింది. ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం,అధికారుల ఇష్టారాజ్యంతో ప్రధానంగా కలెక్టరేట్ వద్ద ఎటువంటి ధర్నాలు చేయకుడదని నిషేధాజ్ఞలు జారీ చేయడం దారుణమంటూ పలువురు ప్రజా సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా లేని విధంగా కలక్టరేట్ వద్ద కాకుండా ఎవరికీ కనబడని చోట ధర్నా చౌక్ ఏర్పాటు చేయడం వెనుక అధికార పార్టీ నేతల హస్తం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

కలెక్టరేట్ వద్ద ధర్నా వేదికపై నిర్ణయం చేయాలి



జిల్లా కలెక్టర్, ఎస్పి గుర్తింపు ఉన్న రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి కలెక్టరేట్ ధర్నా వేదిక అంశంపై పునరాలోచన చేయాలి. హైకోర్టును ఆశ్రయించాల్సిన అవసరం రాకుండా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలి. సిటీ పోలీస్ ఏకపక్ష నిర్ణయాలు కొనసాగిస్తే ప్రభుత్వ ప్రతిష్ట మరింత మసక బారుతుందని గుర్తించాలి.

- దూసర్లపూడి రమణరాజు, సామాజిక వేత్త, కాకినాడ

పోలీసుల విపరీత ధోరణి సరికాదు



ప్రజాస్వామ్య యుతంగా ఆందోళనలు చేస్తున్న వామపక్షాలు, ప్రజాసంఘాలపై పోలీసులు ఇటీవల విపరీత ధోరణిని ఎక్కువగా ప్రదర్శిస్తున్నారు. ఇది ఏమాత్రం సరికాదు. మహిళల పట్ల కూడా పోలీసులు ప్రవర్తిస్తున్న తీరు శోచనీయం. ఉన్నతాధికారులు స్పందించి అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలి.

- ఎం.రాజశేఖర్, సిపిఎం జిల్లా కన్వీనర్



తుల్యభాగ డ్రైనేజీ అంచున ఉన్న స్మశాన వాటిక చూపుతున్న దళితులు

మురుగు కాలువ చెంతన దళితుల శ్మశానం

సెంటు భూమిలోనే అంత్యక్రియలు

ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందించిన అధికారులు

ప్రజాశక్తి -కరప

మురుగుకాలు చెంత ఉన్న సెంటు భూములోని దళితులు అంత్యక్రియలు నిర్వహించుకుంటున్నారు. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవట్లేదని కరప మండలం గొర్రిపూడి గ్రామంలోని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్న సెంటు భూమి కూడా కాలక్రమేనా వరద ప్రవాహానికి తరగిపోతోందని దళితులు చెబుతన్నారు. ఇదిలా ఉండగా గ్రామానికి చెందిన ఒక కుటుంబం ఈ గట్టును ఆక్రమించుకుని ఇంటిని నిర్మించారు. అంత్యక్రియల సమయంలో ఆ వ్యక్తి అడ్డుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. ఏళ్లతరబడి ఇదే తంతు జరుగుతుందని గ్రామానికి చెందిన పలువురు దళితులు దళిత రక్షణ యాత్ర సందర్భంగా శ్మశానాన్ని సందర్శించి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా నాయకులు కెఎస్.శ్రీనివాస్ దృష్టికి తీసుకొచ్చారు. శ్మశాన స్థలం కోసం స్పందనలో మూడు సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని గ్రామస్తులు పొట్టలకాయల కృష్ణ, శివకోటి అర్జునరావు తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించాలి



గొర్రిపూడి గ్రామంలో దళితుల శ్మశానవాటికి సమస్యపై అధికారులు ఇప్పటికైనా స్పందించాలి. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దళితులకు శ్మశాన స్థలాన్ని కొని ఇవ్వాలని జిఒ 1235ను ఇచ్చారు. ప్రస్తుత సిఎం జగన్ దాన్ని అప్‌డేట్ చేస్తూ ఇటీవల కలెక్టర్లకు సర్క్యులర్ జారీ చేశారు. అయినా అధికారులు స్పందించకపోవడం శోచనీయం. ప్రభుత్వంలో కదలిక రావాలంటే దళితులందరూ ఐక్యంగా పోరాడాలి.

- దడాల సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు



స్ఫూర్తినీయుడు భగత్‌సింగ్

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

భగత్‌సింగ్ యువతరానికి స్ఫూర్తినీయుడు అని పలువురు వక్తలు అన్నారు. భగత్ సింగ్ 116వ జయంతి కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్షులు సిహెచ్.సాహిత్ అధ్యక్షతన జరిగిన సభలో పలువురు వక్తలు మాట్లాడారు. భగత్‌సింగ్ స్వాతంత్ర్య పోరాటాన్ని, ఆయన జీవితంలో ప్రధాన ఘట్టాలను వివరించారు. నేడు దేశం కనీవినీ ఎరగని తీవ్ర కష్ట, నష్టాల్లో ఉందన్నారు. జర్మనీలోని హిట్లర్ తరహా ఫాసిస్ట్ పాలన నేడు భారత్‌లో చూస్తున్నా మన్నారు. ఇదే కొనసాగితే భారత ప్రజానికం తీవ్ర నిర్బంధకాండకు, హత్యాకాండకు గరవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. భగత్ సింగ్ స్ఫూర్తితో దేశాన్ని రక్షించుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. తొలుత భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పెద్దాపురం : పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్, ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో గురువారం స్థానిక నువ్వుల గుంట వీధి సెంటర్లోని భగత్ సింగ్ విగ్రహం వద్ద భగత్ సింగ్ 116వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రొంగల అరుణ్ అధ్యక్షతన జరిగిన సభలో చిల్డ్రన్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు బుద్దా శ్రీనివాస్ మాట్లాడారు. అతి చిన్న వయసులోనే భగత్ సింగ్ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని ఉరికంభమెక్కిన వీరుడున్నారు. నేటి యువత ఆయన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నువ్వుల గుంట వీధి యూత్ సభ్యులు గొర్లి రమేష్, చిన్నా, చిల్డ్రన్స్ క్లబ్ కోశాధికారి కూనిరెడ్డి రవికుమార్, ప్రజానాట్యమండలి నాయకులు ఎస్.బంగారురాజు, దారపురెడ్డి కృష్ణ, మహాపాతిన రాంబాబు, సిఐటియు నాయకులు గడిగట్ల సత్తిబాబు, డి.క్రాంతి కుమార్, ఎం.నరసింహమూర్తి, కె.అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలపై అణచివేత ధోరణి తగదు

విలేకరుల సమావేశంలో వామపక్షాల నాయకులు



ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ప్రజల సమస్యల పరిష్కారం కోసం వామపక్షాలు, ప్రజా సంఘాలు చేస్తున్న ఉద్యమాలపై అణచివేత ధోరణితో వ్యవహరిస్తున్న పోలీసుల తీరు సరికాదని వామపక్షాల నాయకులు అన్నారు. గురువారం స్థానిక సుందరయ్య భవన్‌లో వామ పక్షాల నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా బుధవారం జరిగిన ధర్నాకు ముందుగానే పోలీసుల అనుమతి తీసుకున్నామన్నారు. అందుకు సంబంధించిన అనుమతి పత్రాన్ని విలేకరులకు చూపించారు. శాంతియుతంగా నిరసన చేపట్టి వెళతామని పోలీసులకు చెప్పామన్నారు. అయితే ఉద్దేశపూర్వకంగానే డిఎస్‌పి మురళీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది వాహనాలు, రోప్‌లు, బారికేట్లను సిద్ధం చేసి అడ్డంగా పెట్టి రెచ్చగొట్టే ప్రయత్నం చేశారన్నారు. మహిళల పట్ల కూడా అనుచితంగా వ్యవహరించారన్నారు. వామపక్షాల నేతలను కాలర్ పట్టుకుని ఈడ్చికెల్లడం శోచనీయ మన్నారు. పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై న్యాయపోరాటం చేస్తామన్నారు.

సిపిఎం నాయకులు తిరుమలశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం 15 ఏళ్ల పాటు జవాన్‌గా పనిచేసే వచ్చిన తాను ప్రజా ఉద్యమాల వైపు ఆకర్షితుణ్ని అయి సిపిఎం తరపున ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నానన్నారు. బుధవారం నాటి ధర్నాలో డిఎస్‌పి తనపై ప్రదర్శించిన తీరు అత్యంత దారుణంగా, దుర్మార్గంగా ఉందన్నారు. ఇటువంటి నిర్బంధాలను ఏనాడు చూడలేదన్నారు. ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలియజేస్తే పరుష పదజాలంతో దుర్భాషలాడుతూ, మోకాలితో తన్నుతూ, కాలర్ పట్టుకుని తీసుకెళ్లడం ఎంతవరకు సమంజసమన్నారు. మహిళా సిబ్బంది లేకుండానే పురుష పోలీసులే మహిళలపై చేతులు వేస్తూ విచక్షణారహితంగా తోసుకుంటూ వెళ్లడం సరైన విధానం కాదన్నారు. జరిగిన ఘటనపై తన తప్పేమీ లేదన్నట్లుగా డిఎస్‌పి ప్రెస్ మీట్ పెట్టి కట్టు కథలు అల్లుతున్నారన్నారు.

సంబంధిత అధికారిపై ఎస్‌పి, డిజిపిలకు ఫిర్యాదు చేయడంతో పాటు సివిల్ కేసు వేసి న్యాయం జరిగే వరకూ పోరాడతామన్నారు. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యవర్గ సభ్యులు జె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలపై ఎంతకాలం అణచివేత ధోరణలు ప్రదర్శిస్తారో చూసామన్నారు. వైపిపి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత ప్రజా సమస్యలను అడిగితే అక్రమంగా అరెస్టులు చేయిస్తుందన్నారు. పోలీసులను ఉపయోగించి దాడులు చేయించడం సరికాదన్నారు. మహిళల పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు అత్యంత దుర్మార్గంగా ఉందన్నారు. సిఎం జగన్, ఎంఎల్‌ఎ చంద్రశేఖర్‌రెడ్డి అండతోనే డిఎస్‌పి ఇంకా ఇక్కడే కొనసాగుతున్నారనన్నారు. పోలీసుల తీరుపై ఉద్యమానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పౌర సంక్షేమ సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసు రాజ్యం ఏలుతుందన్నారు. కాకినాడలో స్థానిక ఎంఎల్‌ఎ అండదండలు చూసుకుని పోలీసులు రెచ్చిపోతున్నారని విమర్శించారు. వామపక్షాలు, ప్రజాసంఘాల ఉద్యమాలపై ఉక్కు పాదం మోపాలని చూస్తే మరిన్ని ఉద్యమాలు పుడతాయని హెచ్చరించారు. తక్షణమే డిఎస్‌పిని ఇక్కడ నుంచి బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, న్యూడెమోక్రసీ నాయకులు వి.చిట్టిబాబు తదితరులు మాట్లాడారు. సిపిఎం జిల్లా నాయకులు దువ్వా శేష బాబ్జి, పి.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



3న 'లఖీంపూర్' ఘటనపై నిరసన

ప్రజాశక్తి - కాకినాడ

సంయుక్త కిసాన్ మోర్చా, ఆలిండియా ఉద్యోగ, కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపు మేరకు లఖీంపూర్ రైతుల హత్యాఘటనకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్నట్టు కేంద్ర కార్మిక సంఘాల నాయకుతెలిపారు. కచేరిపేటలోని సిఐటియు కార్యాలయంలో గురువారం కేంద్ర కార్మిక సంఘాల సన్నాహక సమావేశం ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి, ఎసిసిటియు రాష్ట్ర కార్యదర్శి గొడుగు సత్యనారాయణ, ఐఎన్‌టియుసి ఎపి, తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరి రాజు, ఎఐఎఫ్‌టియు జిల్లా నాయకులు అంజిబాబు పాల్గొని మాట్లాడారు. రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం ప్రపంచ కార్మిక వర్గాన్ని ఐక్యం చేయడం కోసం ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య (వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్) 1945 అక్టోబర్ 3న ఏర్పడి నేటికి 78 ఏళ్లు పూర్తి చేసుకుందన్నారు. ఈ సందర్భంగా కాకినాడ మెయిన్ రోడ్డు ఎల్ఐసి ఆఫీస్ వద్ద సంఘీభావంగా మానవహారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ జగన్ ప్రభుత్వ నిర్బంధాలకు వ్యతిరేకంగా ఈ నెల 29న అఖిలపక్షం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించేందుకు నిర్ణయించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు వెంకటరమణ, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ లే-అవుట్లకు పోలవరం మట్టి

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్



మర్రిపాకలో పోలవరం మట్టితో నింపుతున్న లేఅవుట్


మండలంలో మట్టి మాఫియా ఆగడాలకు అంతేలేకుండా పోతోంది. పోలవరం కాలువ గట్ల మట్టిని పట్టపగలో వాహనాలతో తరలించి పచ్చని పంట పొలాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా లే అవుట్లు వేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. జగ్గంపేట మండలం మర్రిపాకలో 161 సర్వే నెంబర్‌లో సాగుభూమి ఉంది. దీన్ని ఎలాంటి అనుమతులు లేకుండా లేఅవుట్‌గా మారుస్తున్నారు. నిబంధనల ప్రకారం సాగు భూమిని మార్చాలంటే రెవెన్యూ అనుమతులు తీసుకొని, ప్రభుత్వానికి రుసుం చెల్లించాల్సి ఉంటుంది. కాని ఇక్కడ అవేమీ లేకుండానే మట్టితో ఫిల్లింగ్ చేస్తున్నారు. ఈ మట్టిని సైతం అక్రమంగా తరలింస్తున్నారు. పోలవరం కాలువ గట్టు మట్టిని యంత్రాలతో తవ్వి రామవరం నుంచి మర్రిపాక రోడ్డు మీదుగా తరలిస్తున్నారు. దీనిపై జగ్గంపేట తహశీల్దార్ శ్రీదేవిని వివరణ కోరగా తాము ఎవరికీ ఎలాంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. విచారణ చేసి అక్రమార్కులకు నోటీసులు ఇస్తామని చెప్పారు.

ఘనంగా గణపతి నిమజ్జనాలు

ప్రజాశక్తి -కరప

కరపలో గురువారం గణపతి నిమజ్జనాలు పోలీసులు బందోబస్తు మధ్య ఘనంగా చేపట్టారు. ట్రాఫిక్‌కి ఎటువంటి అంతరాయం కలగకుండా, ప్రమాదాలు జరగకుండా ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. గురువారంతో చాలావరకు నిమజ్జనాలు పూర్తయ్యాయని ఎస్ఐ తెలిపారు.

కార్టూ'నిజం'



నాసిరకం మద్యంతో మరణాలు

ఘనంగా జాషువా జయంతి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఆధునిక తెలుగు కవులలో గొప్ప పేరుగాంచిన విశ్వ కవి గుర్రం జాషువా అని ఎస్‌పి ఎస్.సతీష్‌కుమార్, కాకినాడ కార్పొరేషన్ ఇన్‌ఛార్జి కమిషనర్ పి.సత్యకుమారి పేర్కొన్నారు. గురువారం కాకినాడ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో, జిల్లా పోలీస్ కార్యాలయంలో గుర్రం జాషువా జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తెలుగు ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన మహాకవి గుర్రం జాషువా అని కాకినాడ కార్పొరేషన్ ఇన్‌ఛార్జి కమిషనర్ పి.సత్యకుమారి అన్నారు. ఎస్‌పి మాట్లాడుతూ కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని మూఢాచారాలపై తిరుగుబాటు చేసిన మహోన్నత వ్యక్తి జాషువా అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎం.ఏసుబాబు, మేనేజర్ కె.సత్యనారాయణ, డిప్యూటీ డైరెక్టర్ సిహెచ్.ప్రసాద రావు, డిఇ కె.లోవరాజు, వర్మ, జయరామ్, చక్రవర్తి, సూరిబాబు, మురళి తదితరులు పాల్గొన్నారు

పెద్దాపురం : సమాజంలో కుల వివక్షత విశ్వరూపాన్ని తన కలం ద్వారా ఆవిష్కరించిన తిరుగులేని విశ్వమరుడు జాషువా అని సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జోశ్యుల కృష్ణబాబు అన్నారు. గురువారం యాసలపు సూర్యారావు భవనంలో సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించిన గుర్రం జాషువా జయంతి సభకు ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన జాషువా రచించిన గబ్బిలం కావ్యంలోని పద్యాలను ఆలపించారు. సాహితీ స్రవంతి ఉపాధ్యక్షుడు ముప్పిటి రవికుమార్ గుర్రం జాషువా రచించిన పద్య కావ్యాల సారాంశాన్ని వివరించారు. తొలుత జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సభలో యుటిఎఫ్ నాయకులు ప్రభాకర్ వర్మ, సాహితీ స్రవంతి గౌరవాధ్యక్షులు చల్లా విశ్వనాథం, సాహితీ స్రవంతి కార్యదర్శి కొత్త శివ ప్రసంగించారు. ఈ సభలో ప్రజానాట్యమండలి కళాకారులు రొంగల వీర్రాజు, దారపురెడ్డి కృష్ణ, డి.సత్యనారాయణ బృందం అభ్యుదయ గీతాలను, జాషువా పద్యాలను ఆలపించారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో గుర్రం జాషువా జయంతిని గురువారం నిర్వహించారు. గ్రంథాలయ అధికారి నాగరాజు జాషువా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కోటపాడు ప్రధానోపాధ్యాయులు ఆర్.వెంకటేశ్వరరావు, కొత్త నాగేశ్వరరావు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరు దొరబాబు, మున్సిపల్ చైర్మన్ బొడ్డు తులసిమంగతాయారు, మున్సిపల్ వైస్ చైర్మన్లు నెక్కంటి సాయిప్రసాద్, కనకాల మహాలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



పెద్దాపురంలో సాహితీస్రవంతి ఆధ్వర్యంలో నాయకుల నివాళి

ఏలేశ్వరం : అభ్యుదయ కవి గుర్రం జాషువా జయంతిని స్థానిక శాఖ గ్రంథాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జడ్‌పిటిసి మాజీ సభ్యులు శిడగం వెంకటేశ్వరరావు జాషువా చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాషువా తన రచనలతో యావత్ జాతిని జాగృతం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బంటుపల్లి అప్పారావు, వూరా నానాజీ ఉడతల రమణారావు, శిడగం రామకష్ణ, కే ప్రతాప్ కుమార్, అనిల్ కుమార్, గ్రంథాలయాధికారి కవికొండల సత్యనారాయణ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మద్యం బాటిళ్ల స్వాధీనం

ప్రజాశక్తి - యానాం

యానాం నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ శేరు నూకరాజు తెలిపారు. స్థానిక దరియాలతిప్ప ఫ్లడ్ బ్యాంక్ రోడ్‌లో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ఆటోలో తరలిస్తున్న 384 బీరు బాటిళ్లను పట్టుకున్నామన్నారు. వీటి విలువ రూ.43 వేల ఉంటుందన్నారు. పట్టుకున్న మద్యాన్ని రెవెన్యూ శాఖకు అప్పగించామన్నారు.

బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రత్తిపాడు ఎస్ఇబి అధికారులు ఏలేరు రిజర్వాయర్ ప్రాంతాల్లో గురువారం ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఎస్ఇబి సిఐ పి.అశోక్ తెలిపిన వివరాల మేరకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏలేరు పరివాహక ప్రాంతాల్లో ప్రత్యేక దాడులు చేశామన్నారు. ఈ దాడుల్లో సారా తయారీకి సిద్ధం ఉంచిన బెల్లపు ఊట ధ్వంసం చేయడంతో పాటు 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అనంతరం పేరవరంలో పరివర్తన 2.0 పేరుతో అవగాహన సదస్సు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఇబి ఎస్ఐ బి.శ్రీనివాస రావు, సిబ్బంది వెంకన్నదొర, కృష్ణార్జునబాబు, ఎం.వెంకటేశ్వరరావు, రాజు పాల్గొన్నారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం జి మేడ పాడు-పెదబ్రహ్మదేవం మధ్యలో విజయవాడ కు వెళ్లే అప్ లైన్ ట్రాక్ పై గుర్తు తెలియని రైలు కింద పడ తిమ్మాపురం వాసి పెదపూడి నాగ గంగా సత్య శ్రీనివాస్ (36) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సామర్లకోట రైల్వే పోలీసుల సమాచారం ప్రకారం శ్రీనివాస్ ఈ ఉదయం ప్రాంతం లో గుర్తు తెలియని రైలు కింద తల తలపెట్టి ఆత్మ హత్య కు పాల్పడ్డాడన్నారు. అయితే ఆత్మహత్య కు గల కార ణాలు తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి జిఆర్‌పి ఎస్ఐ బి.లోవరాజు దర్యాప్తు చేస్తున్నారు.

పాము కాటుకు రైతు కూలి మృతి

ప్రజాశక్తి-ఏలేశ్వరం

పాముకాటుకు గురై వ్యవసాయ కూలి మృతి చెందిన సంఘటన తిరుమాలి గ్రామంలో తీవ్ర విషాదానికి గురి చేసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దేశాల రాంబాబు (48) తిరుమాలి గ్రామంలో వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్నాడు. యథావిధిగా గురువారం మధ్యాహ్నం పొలం పనికి వెళ్లిన రాంబాబును పాము కాటేసింది. దీంతో స్థానికులు ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య దేవి, కుమారులు నూకరాజు, సత్తిబాబు ఉన్నారు.



బురద సమస్యపై ఆందోళన తెలుపుతున్న ప్రజలు

బురద సమస్య పట్టదా?

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట మున్సిపాలిటీ 31వ వార్డులో నివాసాల మధ్య రహదారి బురదమయంగా మారి అత్యంత దారుణంగా ఉండడంపై ఆ వార్డు ప్రజలు గురువారం ఆందోళన వ్యక్తం చేశారు. రెండు నెలలుగా తమ నివాసాల మధ్య బురద వీడకుండా ఉండడంతో ఇంటి నుంచి కాలు బయట పెట్టలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. తాగేందుకు నీళ్ల పట్టుకునే కుళాయి సైతం బురదలో చిక్కుకుని ఉందని తెలిపారు. గత రాత్రి కురిసిన భారీ వర్షానికి పరిస్థితి మరింత దారుణంగా మారిందన్నారు. ఇళ్లలోకి విషపురుగులు వచ్చి చేరాయని ఆందోళన వ్యక్తం చేశారు. దోమలు కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయన్నారు. అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో జగనన్నకు చెబుదాంలో ఫిర్యాదు చేశామన్నారు. అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

నేడు అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలో ప్రజల నుంచి నేడు 'జగనన్నకు చెబుదాం' అర్జీలను స్వీకరిస్తామని కమిషనర్ కె. దినేష్ కుమార్ ఓ ప్రకటనలో గురువారం తెలిపారు. అర్బన్‌కు సంబంధించి జెకెసి కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, నగర ప్రజలు అధికారులను నేరుగా కలిసి తమ సమస్యలను అర్జీల రూపంలో తెలియ చేయవచ్చునని తెలిపారు. శుక్రవారం ఉదయం 10.30 నుంచి ఈ కార్యక్రమం ప్రారంభం అవుతాదని తెలిపారు.



కవి నేలపూరి రత్నాజీని సత్కరిస్తున్న దృశ్యం

జాతీయ అవార్డు గ్రహీత 'నేలపూరి'కి సత్కారం

ప్రజాశక్తి - చాగల్లు

జాతీయ అవా ర్డును అందుకున్న చాగల్లు గ్రామానికి చెందిన కవి నేల పూరి రత్నాజీని ఘనంగా సత్కరించారు. కృష్ణా జిల్లా కంచికర్లలో గుర్రం జషువా 128 వ జన్మదినం పురష్క రించుకుని ఆయనను దుశ్శా లువాతో ఘనంగా గురువారం సత్కరించారు.. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

'చలో విజయవాడ' జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - కాకినాడ

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న చేపట్టనున్న 'చలో విజయవాడ' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం సుందరయ్య భవన్‌లో ఈ మేరకు ముద్రించిన పోస్టర్‌ను ఎస్ఎఫ్ఐ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ విద్యకు దూరమవుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ విద్యారంగం మొత్తం కార్పొరేట్, ప్రయివేటు పరమవుతుందన్నారు. ఈ విధానాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో నూతన జాతీయ విద్యావిధానాన్ని ఎక్కడా అమలుకాని రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. తరగతులు ప్రారంభించి నాలుగు నెలలైనా నేటికీ జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయలేదన్నారు. హానర్స్ డిగ్రీ విధానం కారణంగా అడ్మిషన్లు పూర్తికాలేదన్నారు. ఆన్‌లైన్ అడ్మిషన్ ప్రక్రియ ఆపాలని, హానర్స్ డిగ్రీ రద్దు చేయాలని, జిఒ 77 రద్దు చేసి పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన, వసతి దీవెన పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాకినాడ జిల్లాలో ఉన్న సంక్షేమ హాస్టళ్లకు నూతన భవనాలు నిర్మించాలని, సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచాలన్నారు. కాకినాడ జిల్లాలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వాసు, సాహిత్య, ఆదర్శ కార్తిక్, పవన్, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



మాట్లాడుతున్న శాంతకుమార్

లాయర్లకు రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

ప్రజాశక్తి -కాకినాడ

లాయర్లకు రక్షణ చట్టాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ తెలిపింది. గురువారం కాకినాడలోని కాస్మోపాలిటన్ క్లబ్‌లో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్(ఐలు) సమావేశం సీనియర్ న్యాయవాది కుంచే శ్రీహరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఐలు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.శాంతకుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు కోల్పోయిన హక్కుల కోసం పోరాడడం ఐలు లక్ష్యమన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు, జిల్లా కోర్టుల్లో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు సమాన ప్రాతినిధ్యాలను కల్పించాలన్నారు. ఎజిపి, పిపి పోస్టులకు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలను ఎంపిక చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి నాగాబత్తుల రాంబాబు ఆహ్వానం పలకగా రాష్ట్ర ఐల నాయకుడు గుంటి సురేష్ బాబు, ఉభయ గోదావరి జిల్లాల కో-ఆర్డినేటర్ యు.విష్ణుకుమార్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు కోట రామ్మోహన్‌రావు, పినిపే రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కన్వీనర్‌గా నాగాబత్తుల రాజబాబు, కో-కన్వీనర్గా వడ్డి శ్రీనివాసరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సామర్లకోటలో కుండపోత

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

అల్పపీడన ప్రభావంతో సామర్లకోట పట్టణంలో బుధవారం కుండపోత వర్షం కురిసింది. సాయంత్రం నుంచి రాత్రి వరకూ 68 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షం బీభత్సాన్ని సృష్టించింది. పట్టణమంతా చెరువయ్యింది. ఎక్కడ చూసినా ప్రధాన రహదారులు, ముఖ్య కూడళ్లు, ఆర్‌టిసి బస్టాండ్, రైల్వేస్టేషన్ ఆవరణ అన్ని ప్రాంతాలు వర్షపునీటితో నిండిపోయాయి. గంటకు పైగా ఎడతెరపి లేకుండా కురిసిన వర్షానికి పట్టణంలో జనజీవనం స్తంభించింది. డ్రెయినేజీలు పొంగడంతో మురుగునీరు రోడ్లపైకి చేరింది. రైల్వే స్టేషన్ ఎదురుగా, కెనాల్ రోడ్డుపై ఐదు తూముల వద్ద, కాకినాడ రోడ్ లోని పలు ప్రాంతాల్లోనూ వర్షపు జలాలు రోడ్లపై ప్రవహించాయి. వాహనదారులు, ప్రయాణికులు, ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆర్‌టిసి బస్టాండ్ పూర్తిగా నీటమునగడంతో ప్రయాణికుతు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

రేబిస్ టీకాలు వేయించాలి

కాకినాడరూరల్ : పెంపుడు జంతువులకు రేబిస్ టీకాలు వేయించాలని పశు వైద్యులు డాక్టర్ తలాటం సురేష్ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ రేబిస్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమం ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కుక్క, పిల్లి, గబ్బిలం వంటి వాటికి వైరస్ ఉంటే అవి కరిస్తే మనుషులకూ రేబిస్ వస్తుందన్నారు. కుక్క కరిచిన వెంటనే సబ్బు నీటితో శుభ్రం చేయాలని అనంతరం ఇంజక్షన్లు చేయించుకోవాలని సూచించారు. రేబిస్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏటా 60 వేల మంది మరణిస్తున్నారన్నారు. ప్రాణాంతక వ్యాధి అయినందున దీన్ని నియంత్రించడానికి 2007 నుంచి ప్రతి ఏటా సెప్టెంబర్ 28న ప్రపంచ రాబిస్ నివారణ దినోత్సవంగా జరుపుకుంటున్నామని సురేష్ తెలిపారు. అనంతరం జాతీయస్థాయిలో ఉత్తమ సర్జన్ పురస్కార గ్రహీత అయిన డాక్టర్ సురేష్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, డాక్టర్ శిరీష, యనమల రామం, ఎస్. శ్రీ నగేష్, మీనాక్షి, సుబ్బారావు, శిరీష పాల్గొన్నారు.

ముస్లిముల ప్రత్యేక ప్రార్థనలు

పెద్దాపురం : మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా గురువారం స్థానిక జామియా మసీదు ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, అంజుమన్ ప్రెసిడెంట్ సయ్యద్ అబ్దుల్ ఖాదర్, షేక్ గౌస్ రఫీ, బాబూలాల్, దొరబాబు, ఎపి అగ్రో డైరెక్టర్ కరీం జానీ పాల్గొన్నారు.

పలుచోట్ల అన్నదానాలు

పెద్దాపురం : గణపతి నవరాత్రుల ముగింపు సందర్భంగా పెద్దాపురం మండల పరిధిలోని పలు గ్రామాల్లో,పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలలో గురువారం అన్నదానాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరు దొరబాబు, చైర్మన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయిప్రసాద్, కనకాల మహాలక్ష్మి, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఇనుకొండ విష్ణు చక్రం, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రౌతులపూడి మండలం బలరామపురం తదితర గ్రామాల్లో గణపతి నవరాత్రుల ముగింపును పురస్కరించుకుని అన్నదానాలు చేశారు. రౌతులపూడిలో సత్యదేవ కాలనీవాసుల ఆధ్వర్యంలో, బలరామపురంలో కొత్త రామాలయం వద్ద యువత ఆధ్వర్యంలో అన్నదానాలు జరిగాయి.

హుస్సేన్‌పురంలో టిడిపి రిలే దీక్షలు పాదయాత్ర

సామర్లకోట రూరల్ : చంద్రబాబుకు మద్దతుగా సామర్లకోట మండలం హుస్సేన్‌పురంలో గురువారం టిడిపి నాయకులు రిలే నిరాహార దీక్షలు చేశారుర. అనంతరం గ్రామంలో పాదయాత్రను చేపట్టారు టిడిపి గ్రామ అధ్యక్షుడు చల్లా బుజ్జి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పాదయాత్రలో ఎంఎల్ఎ చిన రాజప్ప తమయుడు నిమ్మకాయల రంగనాగ్, నాయకులు పాలకుర్తి శ్రీనుబాబు, జి.రామకృష్ణ, తోటకూర శ్రీనివాస్, పాల్గొన్నారు.

దళిత లబ్ధిదారులకు భూములు అప్పగించాలి

ప్రజాశక్తి-తాళ్ళరేవు

దళితులకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన భూములను లబ్ధిదారులకు వెంటనే అప్పగించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తాళ్ళరేవు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు మాట్లాడుతూ పటవల బూరుగు పుంత ప్రస్తుత పైడా కళాశాల వెనుక ప్రాంతంలో సర్వేనెంబర్ 486/4, 486/ 2 లో పంట కాలువ గట్టున పటవలకు చెందిన ఆరుగురు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 30 సెంట్లు చొప్పున 1977లో దళితులకు భూమి కేటాయించిందన్నారు. ఆ భూముల్లో పైడా కళాశాల యాజమాన్యం అక్రమ కట్టడాలు నిర్మించి, మిగిలిన భూముల్లో చెత్త వేసి లబ్ధిదారులకు ఆటంకం కలిగిస్తోందని ఆ భూములను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని ప్రభుత్వానికి లబ్ధిదారులు ఫిర్యాదు చేశారన్నారు.

ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్పందించిన అధికారులు ఈనెల 28న ఆధారాలతో రావాలని లబ్ధిదారులకు నోటీసులు పంపించింది అన్నారు. అయితే లబ్ధిదారులు తహశీల్దార్ కార్యాలయానికి రాగా కార్యాలయం తాళం వేసి ఉందని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కెఎస్.శ్రీనివాస్ తెలిపారు. లబ్ధిదారులను ఆధారాలతో రమ్మన్న అధికారులు సెలవు రోజు పరిశీలించకుండానే తేదీ నిర్ణయించడం, లబ్ధిదారుల పట్ల అధికారుల అలసత్వం బయటపడిందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. వారికి మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నిలిచారు. కార్యక్రమంలో దళిత లబ్ధిదారులు, వారి వారసులు మురమళ్ళ శ్రీను, దడాల సత్యనారాయణ, వేలంగి సత్యనారాయణ, నేల సత్యనారాయణ, మురుగు సాయిబాబు, నాగాబత్తుల అప్పారావు మాట్లాడారు. పైడా కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకుని మా భూములను తిరిగి మాకు అప్పగించాలని లబ్ధిదారులు కోరారు.



తాళ్లరేవు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న దళిత లబ్ధిదారులు

ఉత్సాహంగా గణపతి లడ్డూల వేలం

ప్రజాశక్తి-తాళ్లరేవు

గణపతి నవరాత్రి వేడుకల్లో భాగంగా పలుచోట్ల లడ్డూల వేలం పాటలు గురువారం ఉత్సాహంగా సాగాయి. పి.మల్లవరంలో నిర్వహించిన లడ్డూ పాటలో హైటెక్ బ్యాచ్ సభ్యులు రూ.75 వేలకు లడ్డూను దక్కించుకున్నారు. జి. వేమవరం మట్లపాలెం కాలనీ వినాయక మండపంలో ఏర్పాటు చేసిన 50 కిలోల లడ్డూను స్థానిక వైసిపి నాయకుడు దెయ్యాల సత్తిబాబు రూ.28,500 కు వేలంపాటలో దక్కించుకున్నారు. పాతకోరంగిలో వినాయక లడ్డూను చల్లా వెంకటేశ్వరరావు మనమడు అడబాల వీరబాబు రూ.13 వేలకు దక్కించుకున్నారు. పాతకోరంగి శెట్టిబలిజ రామాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక లడ్డూను యువజన సంఘం సభ్యులు రూ.9, 500కు పాడుకున్నారు.

పాతకోరంగిలో భారీ అన్నదానం

గణపతి నవరాత్రి వేడుకల్లో భాగంగా కోరంగి పంచాయతీ పాతకోరంగి గ్రామంలో గురువారం భారీ అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుంచి అనేక మంది తరలివచ్చి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనాలకు పటిష్ట బందోబస్తు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

గణేష్ నిమజ్జన కార్యక్రమాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్‌పి పి.జగదీష్ తెలిపారు. రాజమహేంద్రవరం నగరంలోని పుష్కర ఘాట్ వద్ద పోలీసు బందోబస్తు, వినాయకుని నిమజ్జనం ఏర్పాట్లను గురువారం రాత్రి ఆయన ప్రత్యక్ష పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుష్కర ఘాట్ దగ్గరలో ఉన్న వినాయక నిమజ్జన ప్రదేశమైన ఇసుక ర్యాంపు వద్ద జరుగుచున్న నిమజ్జనం సందర్భంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వినాయకుని ఊరేగింపుల సమయంలో రోడ్లమీద ఎటు వంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా, నిర్దిష్ట మార్గాలను కేటాయించి, రూట్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎటువంటి ప్రాణహాని జరగకుండా, గజ ఈతగాళ్లను పెట్టి, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులను సమన్వయం చేసుకుని పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆయన ఆదేశించారు.

మత్స్యకార మహిళలకు వృత్తి నైపుణ్యంపై శిక్షణ

ప్రజాశక్తి-తాళ్లరేవు

మత్స్యకార మహిళలకు ఫిష్ వాల్యూ ఎడిషన్‌కి సంబంధించి వృత్తినైపుణ్యంపై శిక్షణ ఇచ్చారు. స్థానిక మత్స్యశాఖ కార్యాలయంలో యుఎన్‌డి పి.జిసిఎఫ్ సౌజన్యంతో మండల పరిధిలోని 50 మందికి శిక్షణ కార్యక్రమాన్ని మత్స్యశాఖ ఎడి లావణ్య గురువారం ప్రారంభించారు. మూడు రోజులపాటు ఈ శిక్షణ జరుగుతుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో మత్స్యశాఖ ఎఫ్‌డిఐ జి.గోపి, గ్రామ మత్స్య సహాయకులు, సాగర మిత్రలు సిబ్బంది పాల్గొన్నారు.

కెసిబిఎస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - కాకినాడ

కెసిబిఎస్ శతాబ్ది ఉత్సవాల్లోభాగంగా ది కాకినాడ కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం పవర్ ట్రినిటీ హాస్పిటల్ సిబ్బంది వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రముఖ ఆంకాలాజిస్ట్, డాక్టర్ అమృత, పల్మానాలజిస్టు డాక్టర్ ప్రియాంకదర్శిని పాల్గొని వైద్యసేవలు అందించారు. ఈ కార్యక్రమానికి కెసిబిఎస్ అధ్యక్షులు కోసూరి సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు. ఉపాధ్యక్షులు రెడ్డి వీర రాజేంద్ర కుమార్, డైరెక్టర్లు ముత్తా మధు, ముమ్మిడి వెంకటరమణ, ఓబిలశెట్టి బుచ్చిరాజు శివ బాలయోగి, కోసూరి లక్ష్మి ప్రసాద లావణ్య, ఇంచార్జి మేనేజర్ చీమలకొండ గంగాధరం ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కోసూరి శ్రీనివాస సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా సంఘ సభ్యులకు మెరుగైన ఆరోగ్య సేవలు అందాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు.

ప్రకృతి సాగుతో లాభాలు

జగ్గంపేట రూరల్ : ప్రకృతి సాగుతో లాభాలు పొందొచ్చని క్లస్టర్ అధికారి శ్రీదేవి అన్నారు. మండలంలోని గొల్లలగుంటలో ఎస్‌టుఎస్ విధానంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టామన్నారు. గురువారం గొల్లలగుంటలో కాకినాడ జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ ఆదేశాల మేరకు విఒలో కంపక్ట్ బ్లాక్ మోడల్‌లో కొంతమంది రైతులు కలిసి ఎస్ టు ఎస్ విధానంలో చేపట్టిన ప్రకృతి సాగును ఆమె పరిశీలించారు. యెల్లో ప్లేట్స్, పక్షి స్థావరాలు, లింగర్షక బట్టలు రైతులు తమ పొలాల్లో పెట్టారన్నారు. గట్లపై వంగ , మిర్చి , బంతి మొక్కలు వంటి పలు రకాల పంటలను వేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ నాగేశ్వరరావు, మండల డిజిటల్ ఇంఛార్జి పడాల రాజేష్ , నాగేశ్వరావు, గౌరి, సత్యనారాయణ, కృష్ణవేణి, వీరరాఘవ, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ

కాకినాడ కార్పొరేషన్ : నగరంలో ముస్లిములు మిలాద్ ఉన్ నబీని గురువారం ఘనంగా నిర్వహించారు. రమణయ్యపేట మార్కెట్ సమీపంలో గల మస్జిద్-ఏ- ఖుబా నుంచి ముస్లిములు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మస్జిద్ ఇమామ్ జహంగీర్ మిలాద్ ఉన్ నబీ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో గౌస్, హుస్సేన్, రోషాన్, అలీషా, బాషా, ఖాజా, ఇస్మాయిల్, రియాజ్, మహ్మద్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
O.S. 63/2012, E.P. 40/2016
E.A. 176/2023

Between:
అక్షింతల వీరభద్రరావు వగైరా
-పిటీషనర్లు/ DHRs
మరియు
1. సుంకరి వెంకట కృష్ణారావు, S/o. నీలకంఠేశ్వరరావు, డో.నెం. 5-61, హరిజనపేట, రాజుల తూరంగి, కాకినాడ.
2. సుంకరి సత్య, W/o. వెంకట కృష్ణారావు, డో.నెం. 5-61, హరిజనపేట, రాజుల తూరంగి, కాకినాడ.
-రెస్పాండెంట్లు/ JDRs

పై నెంబరు పిటీషన్లో మీకు కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నారు. ఇందు విషయమై మీకు ఏమైనా ఆక్షేపణలున్నచో **వాయిదా తేది. 11-10-2023 ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు మనవి చేసుకొనవలెను. లేనిచో సదరు పిటిషను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియగలరు.

డి.ఎల్.నరసింహారావు
ఎస్(డి) ఉమాదేవి, అడ్వకేట్లు
కాకినాడ, సెల్: 9848403332

ప్రకటన
మహారాజశ్రీ ప్రత్తిపాడు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 67/2023

బిట్వీన్:
కరణం వెంకటేశ్వరరావు ...వాది
మరియు
అల్లుమళ్ళ వీరబాబు, తండ్రి: ప్రకాశం, వృత్తి: వ్యాపారం, రెసిడెంట్ ఆఫ్ యర్రవరం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా.
...ప్రతివాది

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీపై వాది దావా దాఖలు చేసి ఎన్నిపర్యాయములు మీకు సమన్లు పంపియున్ననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోనందున వాది కోరిక మేరకు శ్రీ కోర్టు వారు మీకు ఈ పేపరు పబ్లికేషన్ రూపములో దావా సమన్లు అందజేయమని ఆర్డరు వేసియున్నారు. సదరు కేసు **ది.11-10-2023వ తేదీకి వాయిదా అయి ఉన్నది. పై తేదీన కోర్టు యందు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని ఉదయం గం॥ 10:30 ని॥లకు కోర్టు ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరుచుకొనవలెను.** లేనిచో మీ పరోక్షమున దావా పరిహారములు పరిష్కరించబడును.

కాపిశెట్టి శ్రీనివాసరావు
ప్రత్తిపాడు, అడ్వకేట్, ప్రత్తిపాడు.
27-9-23. సెల్: 99481 32864

పబ్లిక్ నోటీసు
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి పిఠాపురం వారి కోర్టు
E.P.No. 37/2023
O.S.No. 514/2017

బిట్వీన్:
పాలిక శ్రీనివాసరావు, తండ్రి: అప్పారావు, R/o. కాకినాడ. ...డి. హెచ్. ఆర్
అండ్
ముమ్మిడి శ్రీహరి, తండ్రి: సత్యనారాయణ, 46 సం॥లు, బిజినెస్, R/o. డో.నెం. 39-1-8, ముమ్మిడి వారి లేన్, రంగయ్యనాయుడు వీధి, కాకినాడ. ...జె.డి.ఆర్

పై నెంబరు ఎగ్జిక్యూషన్ పిటీషను (ఇ.పి.నెం. 37/2023) నందు రెస్పాండెంటు /జె.డి.ఆర్ అయిన మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని నోటీసులు పంపినా అవి అందుకొనకుండా త్రిప్పి పంపుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు ఉత్తర్వు ననుసరించి ఈ పబ్లిక్ ప్రకటన ద్వారా జె.డి.ఆర్. అయిన మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు దావా ది.03-10-2023న మీ హాజరు కొరకు ఉన్నది. **ది.03-10-2023వ తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని కోర్టు వారి ముందు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలియజేసుకొనవలెను.** లేనిచో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు కేసు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

B.A.K.ESWAR BABU
Advocate for DHR
పిఠాపురం, Pithapuram.
27-9-23. Cell: 94910 10818

ప్రకటన

నా క్లయింటు అయిన తూర్పు గోదావరి జిల్లా, పెదపూడి మండలం, గొల్లలమామిడాడ శివారు లక్ష్మీనర్సాపురం గ్రామ కాపురస్తులు **తాడి రామరెడ్డి గారి భార్య తాడి విజయలక్ష్మి** గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..,

తూర్పు గోదావరి జిల్లా, పెదపూడి మండలం, గొల్లలమామిడాడ గ్రామ కాపురస్తులు తాడి వెంకటరెడ్డి గారి కుమారుడు **తాడి సాయిరామరెడ్డి** గారి వద్ద నుండి నా క్లయింటు ది.03-06-2013వ తేదీన **క్రయ దస్తావేజు నెం. 1509/2013 (ఎస్.ఆర్.ఓ. బిక్కవోలు)** ద్వారా కొనుగోలు చేసిన దస్తావేజు పోయినది. సదరు విషయమై పెదపూడి పోలీసు వార్కి కంప్లయింట్ ఇవ్వగా వారు ది.27-08-2023వ తేదీన నాన్ ట్రేసబుల్ సర్టిఫికెట్ జారీ చేసియున్నారు. కావున సదరు షెడ్యూలు దాఖలా ఆస్థికి సంబంధించిన దస్తావేజు ఎవరి వద్దనైనా ఉన్న ఎడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు. అట్లు కాకుండా సదరు దస్తావేజును ఉపయోగించి ఏవిధమైన లావాదేవీలు జరిపిననూ అవి చెల్లనేరవనియు, అట్టివారిపై చట్టపరంగా నా క్లయింటు తీసుకొను సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని ఈ ప్రకటన ద్వారా యావన్మందికీ తెలియజేయడమైనది.

__షెడ్యూలు:__ తూర్పు గోదావరి జిల్లా, పెదపూడి మండలం, బిక్కవోలు సబురిజిస్ట్రారు ఆఫీసులో చేరిన గొల్లలమామిడాడ గ్రామ పంచాయితీ బోర్డు యేరియాలో చేరిన గొల్లలమామిడాడ గ్రామం తాలూకు స.నెం. 390/1రు పూరా య.4-18ట్లు తూర్పు వైపు య.2-09ట్లులో పడమరలో మధ్య అనగా 8వ బ్లాకు, అమ్మిరెడ్డి పురంలోని డో.నెం. 8-238రుకు ఉత్తరం వైపున గల చ॥గ॥236 లేక 179.6 చ॥మీటర్లు స్థలమునకు కొలతలు, హద్దులు: __తూర్పు:__ అ॥49-03లు ఇరువది అడుగుల వెడల్పు రోడ్డు. __పడమర:__ అ॥49-03లు మా తాలూకు స్థలం. __ఉత్తరం:__ అ॥43-00లు మా తాలూకు స్థలం. __దక్షిణం:__ అ॥43-00లు హేమాద్రిబట్ల వెంకటఫణి భాస్కరరామారావు గారి స్థలం.

మేడపాటి రామారెడ్డి, అడ్వకేట్,
డో.నెం. 23-7-7/1, దుగ్గిరాలవారి వీధి,
కాకినాడ. సెల్: 90394 39999

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
O.S. 62/2012, E.P. 39/2016
E.A. 175/2023

Between:
అక్షింతల వీరభద్రరావు వగైరా
-పిటీషనర్లు/ DHRs
మరియు
1. సుంకరి వెంకట కృష్ణారావు, S/o. నీలకంఠేశ్వరరావు, డో.నెం. 5-61, హరిజనపేట, రాజుల తూరంగి, కాకినాడ.
2. సుంకరి సత్య, W/o. వెంకట కృష్ణారావు, డో.నెం. 5-61, హరిజనపేట, రాజుల తూరంగి, కాకినాడ.
-రెస్పాండెంట్లు/ JDRs

పై నెంబరు పిటీషన్లో మీకు కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నారు. ఇందు విషయమై మీకు ఏమైనా ఆక్షేపణలున్నచో **వాయిదా తేది. 11-10-2023 ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు మనవి చేసుకొనవలెను. లేనిచో సదరు పిటిషను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియగలరు.

డి.ఎల్.నరసింహారావు
ఎస్(డి) ఉమాదేవి, అడ్వకేట్లు
కాకినాడ, సెల్: 9848403332

IN THE COURT OF THE 1st Additional Senior Civil Judge :: Kakinada
I.P.No. 31/2023

Between:
Damaraju Vijaya Durga, W/o. Ganiraju, Aged 34 Years, Calling Nil, D.No. 6/1, Behind Anil Mini Market, Ganganapalli, Kakinada Rural, Kakinada Dist.
...Petitioner
AND
Medapati Satyaveni and 09 Others ***...Respondents***

Respondents:
1) Medapati Satyaveni, W/o Basivi Reddy, Aged 38 years, Finance Business, Paatimeeda, Gollalamamidada, Pedapudi Mandalam, Kakinada Dist.
2) Goluguri Manjula, W/o Padmanabha Reddy, Aged 28 years, Finance Business, Patimeeda, Gollalamamidada, Pedapudi Mandalam, Kakinada Dist.
3) Tadi Varalakshmi, W/o Late Adinarayana, Aged 60 years, Finance Business, Near Subrahmanyeswara Swami Temple, Konkuduru-533342, Biccavolu Mandalam, East Godavari Dist.
4) Tetali Satyaveni, W/o Narisi Reddy, Aged 50 years, Finance Business, Near Subrahmanyeswara Swami Temple, Konkuduru - 533342, Biccavolu Mandalam, East Godavari Dist.
5) Kovvuri Seshakumari, W/o Samba Siva Reddy @ Dora, Aged 60 years, Finance Business, Besides Govt. Primary School, Chakalipeta, Konkuduru - 533342, Biccavolu Mandalam, East Godavari District.
6) Mallidi Venkata Reddy @ Abbu, S/o Satyanarayana Reddy, aged 55 years, Finance Business, OPP: Old Health Dispensary, Besides Street of Society, Konkuduru 533342, Biccavolu mandalam, East Godavari District.
7) Kovvuri Venkata Lakshmi, W/o Srinivasa reddy, Aged 45 years, Finance Business, Tossipudi - 533345, Pandalapaka Post, Biccavolu mandalam, East Godavari District.
8) Padala Varalakshmi, W/o Not known, Aged 48 years, Finance Business, Jagan Anna Colony, Gollalamamidada - 533344, Peddapudi mandal, Kakinada District.
9) Medapati Basivi Reddy, S/o Not known, Aged 65 years, Finance Business, Paatimeeda, Gollalamamidada - 533344, Peddapudi mandalam, Kakinada District.
10) Goluguri Padmanabha Reddy, S/o Not known, Aged 38 years, Finance Business, Patimeeda, Gollalamamidada-533344, Peddapudi mandalam, Kakinada District.

పై నెంబరు పిటిషన్లో పిటిషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పై కోర్టువారి ఎదుట పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున సదరు పిటిషన్లో చూపించిన రెస్పాండెంట్స్ మరియు ఇతర బాకీదారులు ఎవరైనా ఉన్నచో పై శ్రీ కోర్టు వారి ఎదుట **ది.16-10-2023 తేదీన ఉదయం 10:30 ని॥లకు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలియపరచుకొనవలెను.**

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

డి.సుబ్రహ్మణ్యం, వి.వి.వి.ఎస్.ఎల్.కిరణ్, ఎం.ధనుంజయరావు,
అడ్వకేట్స్, ఫ్లాట్ నెం. బి4, దేవి నివాస్, భానుగుడి సెంటర్, కాకినాడ.
సెల్: 98497 15132, 80741 76665

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM.
O.S.No 100/2022.

Between:
Sri Vinjamuri Gandhi and others.....Plaintiffs.
And:
Sri Kaligotla Manikyamma and others.....Defendants.
To
__Def No 8:__ Smt Amirapu Seetha Maha Lakshmi W/o V.N.R.C.Prasad, Hindu, aged about 38 Years, Resident of D/No 49-3-4, Maruthi Ashramam, Opposite Atchibabu Nilayam, Lalitha Nagar, Akkayyapalem, Visakhapatnam.
__Def No 9:__ Sri Kaligotla Sanyasi Raju S/o Late Seetharamayya, Hindu, aged about 75 years, Resident of Rampuram Village and Post, Pendurthi Mandal, Visakhapatnam District.
__Def No 10 :__ Sri Kaligotla Lakshmana Rao S/o Late Seetharamayya, Hindu, aged about 69 Years, Resident of Bhramana Street, Cheepuru valasa Village and Post, Kothavalasa Mandal, Vizianagaram District.
__Def No 17:__ Smt Kaligotla Vijaya Lakshmi W/o Late Narasimha Murthy, Hindu, aged about 65 Years, Resident of H/No 9-36, Totha Veedhi, Prathipadu Village and Post, Prathipadu Mandal, East Godavari District.
__Def No 18:__ Sri Kaligotla Narayana Murthy S/o Late Narasimha Murthy, Hindu, aged about 45 Years, Resident of H/No 9-36, Totha Veedhi, Prathipadu Village and Post, Prathipadu Mandal, East Godavari District.
__Def No 19:__ Sri Kaligotla Sri Ram Kumar S/o Late Narasimha Murthy, Hindu, aged about 42 years, Resident of C-2-139, Pinakini Nagar, Sullurupeta, Nellore - 524121.
__Def No 24:__ Sri Kaligotla Sanyasi Vara Prasad S/o Late Kodandaramayya, Hindu, aged about 70 Years, Resident of Bhramana Street, Cheepuruvalasa Village, Cheepuruvalasa Post, Kothavalasa Mandal, Vizianagaram District.
__Def No 26:__ Sri K.K.S.Subramanyam @ Suribabu S/o Late Kodandaramayya, Hindu aged about 52 years, Resident of Bhramana Street, Cheepuruvalasa Village and Post, Kothavalasa Mandal, Vizianagaram District.
__Def No 29:__ Smt Kaligotla Sirisha D/o Late Jogiraju, Hindu, aged about 28 Years Resident of Bhramana Street, Cheepuruvalasa Village and Post, Kothavalasa Mandal, Vizianagaram District

Please take notice that the above named plaintiffs instituted the above matter against you and the same stands posted on __17-10-2023 at 10.30 A.M.__ for your appearance. On that date you to appear in person or through an advocate before the said Honourable Court at __10.30 A.M.,__ failing which the matter will be heard and determined in your absence as exparte as per law.

BODDU SATYANARAYANA,
BODDU KARTHIK,
ADVOCATES, VIZIANAGARAM.
Phone: 9492019394.
08922-222646.